**SET-4**

**Series BVM**

**Code No. 7**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **6** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **6** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 100*

## విభాగం - ఎ

1\. (అ) ఈ క్రింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి : *1×5=5*

(i) తమకార్యంబు పరిత్యజించియువరార్థ ప్రాపకుల్ సజ్జనుల్

(ii) కొంచమైనను తగపంచి కుడువమేలు

(ఆ) క్రింది వానిలో **రెండింటికి** అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : *2×5=10*

(i) ఆహారంకోసం వెదుకుచూ ఎలుక తానే పాముకు ఆహారమైనది, తానొకటి తలచిన దైవమొకటి తలుచునుగదా.

(ii) ఓరాజా ! నీకీర్తి రాజహంస వలె ఆకాశగంగలో విహరించుచున్నది.

(iii) ఈ చీకటి చక్రవాక పక్షుల విరహాగ్ని ధూమమా అన్నట్లున్నది.

2\. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి : *1×7=7*

One of the unique endowments of human beings is the internal urge to change things for the better. It is this creative urge, which has impelled humankind to alter the given conditions of life to create a civilized order of existence. So long as it is active, the quality of life improves, and society grows to higher civilisational levels. When it is inactive, there is stagnation and decay. Thus to be active is to be creative. 'Arrested creativity' is the real root of the present human crisis. Freedom and creativity are closely related. Together they provide the motive power for human growth and betterment. Freedom is a necessary condition for creativity.

## విభాగం - బి

**3.** కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×2=10*

కృష్ణాపత్రిక ద్వారా జాతీయోద్యమంలో తెలుగువారి భాగస్వామ్యాన్ని, భాగధేయాన్ని నిరూపించారు ముట్నూరి కృష్ణారావుగారు. సాంస్కృతిక కళా, సాహిత్య రంగాలలో రామానంద ఛటర్జీ నిర్వహించిన 'మొడరన్ రివ్యూ' పత్రికతో పోల్చదగినది కృష్ణాపత్రిక. నాలుగు దశాబ్దాల పాటు ఒక సార్వత్రిక విశ్వవిద్యాలయంగా, ఒక మహా జాతీయ సంస్థగా తెలుగు వాళ్ళను విద్యావంతులను చేసిన కీర్తి ముట్నూరి వారిది. వీరు 1879లో మచిలీపట్నంలో జన్మించారు. నోబుల్ కళాశాలలో రఘుపతి వెంకటరత్నం నాయుడుశిష్యుడుగా కృష్ణారావులో తాత్వికచింతన, జాతీయదృష్టి, సాహిత్య సౌరభం త్రివేణిసంగమంగా అల్లుకుపోయాయి. మద్రాసులో విద్యార్థిగా ఉండగా బిపిన్ చంద్రపాల్ పత్రిక 'న్యూ ఇండియా' ను చదివి దానివల్ల ప్రభావితులైన ముట్నూరి కృష్ణాపత్రికను నిర్వహించడానికి కావలసిన శక్తియుక్తుల్ని సంపాదించారు.

1892లో కొందరు యువకులు బందరులో సమావేశమై తమ జాతీయభావాల వ్యాప్తికి, సంఘసంస్కరణకి 'కృష్ణాజిల్లాసంఘం' స్థాపించారు. దానికి అనుబంధంగా కృష్ణాపత్రిక ప్రారంభించబడింది. దేశభక్త కొండావెంకటప్పయ్య, శ్రీదాసు నారాయణరావు మొదట్లో సంయుక్త సంపాదకులుగా ఉండేవారు. ముట్నూరివారు పత్రికలో సహసంపాదకులుగా పనిచేశారు. 1907 నుంచి సంపాదక బాధ్యతే కాకుండా కృష్ణాపత్రిక యజమాని అయ్యాడు. ఇక అప్పటినుంచి ప్రారంభమయ్యింది శరపరంపరగా వెలువడే కృష్ణాపత్రిక సంపాదక వ్యాసావళి. అదొక రచన కాదు. మహోద్యమం. స్వాతంత్ర్య సంగ్రామం. నిర్విరామ కర్మయోగం. ఏవారానికి ఆవారం కృష్ణాపత్రిక కోసం ఆంధ్రులు ఎదురుచూసేవారు. పత్రిక రాగానే పల్లెటూరిలో రచ్చబండమీద కూర్చొని ఒకరు చదువుతుంటే మిగిలినవారంతా చుట్టూ నిలబడి విని గంభీర హృదయాలతో దేశభక్తి సౌరభాన్ని నింపుకొని వెళ్ళిపోయేవారు.

**ప్రశ్నలు:**

(i) కృష్ణాపత్రిక కీర్తి ఎటువంటిది ?

(ii) కృష్ణారావు వ్యక్తిత్వంలోని మూడు ప్రధాన గుణాలేవి ?

(iii) కృష్ణా పత్రిక నిర్వహణలో ముట్నూరివారికి ఆదర్శమేది ?

(iv) కృష్ణాపత్రికలోని సంపాదక వ్యాసాలు ప్రజల్ని ఎలా ప్రభావితం చేశాయి ?

(v) కృష్ణాపత్రిక ఏలక్ష్యాలకోసం ప్రారంభింపబడింది ?

## విభాగం – సి

**4.** కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

(i) కాలుష్యరహిత భారత్

(ii) పొదుపు–ఆవశ్యకత

(iii) కేంద్ర – రాష్ట్ర సంబంధాలు

(iv) వ్యాయామం–ఆరోగ్యం

## విభాగం – డి

**5.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) అంతే. వాడు తక్షణం ఏడుపు లంకించుకున్నాడు

(ii) అందుచే పాదుషాలు, గొప్పవారు, కొందరు వర్తకులు హైదరాబాదులో నివసించసాగిరి.

**6.** కింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి : *2×5=10*

(i) గోల్కొండ ప్రభువుల సాహిత్యసేవ తెల్పండి.

(ii) కవిగా, నవలాకారుడిగా అడవి బాపిరాజు విశిష్టతను తెల్పండి.

(iii) ఎద్దుకు, యజమాని తండ్రికి గల స్నేహం వివరించండి.

**7.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) 'వైపంట' నాటిక నామౌచిత్యాన్ని విశదపరచండి.

(ii) కూతురు పుల్లమ్మ కాపురం విషయంలో తండ్రి మల్లయ్య పడిన అవేదనను వివరించండి.

**8.** కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనండి : *1×8=8*

(i) హరి నెకలించి తెచ్చి విహగాధిపువై నిడియె న్మదంబునన్
స్మరహరమౌళిచంద్ర సహజాతము బంధురగంధలుబ్బ ష
ట్చరణ పరీతమున్ సతత సత్ఫల పోషిత దేవజాతమున్
తరుణ పరాశ పుష్ప సముదాయ సమేతము పారిజాతమున్

(ii) తడపేలోరి పుళిందరాజ ! చను మధ్యాహ్నంబు డాయంగన
య్యెడు నివేళ శివార్చనంబునకుమాకేకాంతమై యుండగా
బడు నీవుం గడు డస్సినాడ వటవీ పంక్తి ప్రచారంబులన్
విడు కోపంబిదె శాంతి గైకొనుము వాగ్వివాదమింతేటికిన్

**9.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) దాంభికంబు నీదు తబిసితనము

(ii) గుంపు తరలే వొంపులోకి
కూరుచున్నవు గుండుమీద

**10.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) నగరంలో కురిసే వాన ప్రజలకు కలిగించే ఇబ్బందులేవి ?

(ii) సత్యభామ అలుకను శ్రీకృష్ణుడు ఏవిధంగా తొలగించాడు ?

**11.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) నవల స్వరూప స్వభావాల్ని, వికాసాన్ని వివరించండి.

(ii) శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి.

**12.** కింది వానిలో **ఇద్దరు** కవుల్ని పరిచయం చేయండి : *2×4=8*

(i) కందుకూరి వీరేశలింగం పంతులు

(ii) తెనాలి రామకృష్ణ

(iii) శ్రీరంగం శ్రీనివాసరావు